క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



కుట్టుమిషన్లు అందిస్తున్న సంపూర్ణారెడ్డి

హయత్‌నగర్: మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి అన్నారు. బుధవారం కుంట్లూర్‌లోని గీతాచార్య ఫౌండేషన్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న 35 మందికి కుట్టు మిషన్లు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి లలిత, రాధిక, ట్రైనర్ రేణుక, రాజేశ్వరి, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్ స్టేషన్ పరిధిలోని మాసబ్ చెరువు ఫీడర్ మరమ్మతులు కారణంగా గురువారం పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీరామ్ నగర్, సూరజ్ నగర్, సాగర్ మెయిన్ రోడ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 6 గంటల వరకు యంజాల్ ఫీడర్ పరిధిలోని లక్ష్మి మెగా టౌన్‌షిప్, సూరజ్ నగర్, పాటిగూడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా



మాట్లాడుతున్న యాదయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య వారికి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న ఏఎన్‌ఎంలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ



పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న సుకన్య

యాచారం: యాచారం గ్రామ పరిధిలోని గాండ్లగూడెం, మొగుళ్లవంపు గ్రామాల్లో బుధవారం రూ. 5 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాచారం గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాన్నారు. ఈ కార్యాక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, యాచారం సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గొల్లపల్లి లలిత, పంచాయతీ రాజ్ ఏఈఈ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

మదర్సాకు విరాళం



బియ్యం అందిస్తున్న ముక్రం ఖాన్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామ సమీపంలోని జామియా ఇస్లామియా మదీనాతుల్ మదర్సాకు కల్వకుర్తి పట్టణానికి చెందిన ముక్రంకాన్ క్వింటా బియ్యాన్ని మదర్సా నిర్వాహకులు మహ్మద్ ఆసంకు అందించారు. భవిష్యత్తులో మదరసాకు సాయం అందిస్తామని మక్రం ఖాన్ చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న నారాయణరెడ్డి

ఆమనగల్లు: పట్టణానికిచెందిన మహబూబకు సీఎం సహాయనిధి పథకం క్రింద మంజూరైన రూ. 14 వేలు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన నివాసంలో బుధవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

'గృహలక్ష్మి'కి స్పష్టత కరువు



యాచారం: ఆందోళన నిర్వహిస్తున్న దరఖాస్తుదారులు



ఆమనగల్లు: మీ సేవ కేంద్రం వద్ద కిక్కిరిసిన జనం

యాచారం: గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల స్వీకరణకు స్పష్టత లేకపోవడంతో దరఖాస్తుదారుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. యాచారం తహసీల్దార్ కార్యాలయానికి బుధవారం పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు చేరుకొని ఆందోళన చేశారు. మీ సేవలో అర్జీల స్వీకరణకు ఆప్షన్ లేకపోవడం, ఉదయం 11:30 దాటినా కూడా దరఖాస్తుల స్వీకరణపై అధికారుల నుంచి స్పందన లేదు. దీంతో దరఖాస్తుదారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. అధికారుల నుంచి స్పష్టత లేకపోవడంతో కార్యాలయంలోకి చొచ్చుకెళ్లారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దరఖాస్తుదారులు ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌తో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వం బుధ, గురువారాల్లో అర్జీల స్వీకరణ చివరి తేదీ అని ప్రకటించిందన్నారు. దరఖాస్తుదారులకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాట్లాడారు. స్పష్టత లేకుండానే దరఖాస్తుల స్వీకరణను ఎలా చేపడుతారని ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేర ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ గృహలక్ష్మీ దరఖాస్తుల స్వీకరణ స్థానిక సంస్థల్లోనే ఉంటుందని తెలిపారు. దీంతో దరఖాస్తుదారులు ఆగ్రహంతో వెనుదిరిగారు.



మంచాలలో మీసేవ కేంద్రం వద్ద



తలకొండపల్లి: మీ సేవ కేంద్రం వద్ద జనం

గృహలక్ష్మి దరఖాస్తులకు పడిగాపులు

ఆమనగల్లు: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికేట్ల కోసం సంబంధిత కార్యాలయాల వద్ద జనం ఎగబడ్డారు, దరఖాస్తులు సమర్పించడం కోసం పడిగాపులు కాశారు.

మంచాల: దరఖాస్తుల స్వీకరణకు రెండు రోజుల గడువు ఉందని సోషల్ మీడియాలో రావడంతో మంచాల మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పరుగులు తీశారు.

"ఎక్కడ చేసుకోవాలో అర్థంకావడం లేదు



గృహలక్ష్మీ పథకం కోసం దరఖాస్తుచేసుకోవాడానికి బుధ, గురు రెండురోజులేనని అన్నారు. కానీ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే అక్కడ దరఖాస్తులు తీసుకోవడం లేదు. మీ సేవ కార్యాలయంలో అడిగితే ఆప్షన్ లేదని అంటున్నారు. అసలు దరఖాస్తు ఎక్కడ చేసుకోవాలో అర్థం కావడం లేదు.

– పద్మమ్మ, చౌదర్‌పల్లి

పారిశుద్ధ్యానికి పెద్దపీట

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

తుర్కయంజాల్: పురపాలక సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన చర్యలు చేపడుతామని ఆయన 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: ఏ అంశానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని అనుకుంటున్నారు.

జవాబు: పారిశుద్ధ్యానికి ఎక్కువగా ఇస్తూ స్వచ్ఛ తుర్కయంజాల్‌గా తీర్చిదిద్దాలనేది లక్ష్యం. ఇందులో భాగంగానే పదవీ బాధ్యతలను స్వీకరించిన మొదటి వారం నుంచే కాలనీల్లో మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నా. ఈ వాక్‌లో పారిశుద్ధ్య పనుల పరిశీలనతో పాటు, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

ప్రశ్న: మార్నింగ్ వాక్‌లో ముఖ్యంగా మీరు గమనించింది ఏమిటి?

జవాబు: మార్నింగ్ వాక్ చేపడుతున్నప్పుడు అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ముఖ్యంగా కొందరు చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించకుండా, రోడ్లకు ఇరువైపులా వేస్తుండటం గమనించాను. అలా చేయడం బాధ్యాతారాహిత్యం. చెత్తను ఇష్టానుసారంగా పడేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి, దోమలు, ఈగల వ్యాప్తితో రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడుతుంది. తద్వారా డెంగ్యూ, మలేరియాతో పాటు వైరల్ ఫీవర్‌లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రశ్న: సీజనల్ వ్యాధుల నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: వర్షాకాలంలోనే ఎక్కువగా ఇలాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. కాబట్టి దోమల నివారణకు ప్రతీ రోజు కొన్ని కాలనీల చొప్పున ఫాగింగ్ చేయాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశించాను. ఆయిల్‌బాల్స్‌ను తయారు చేసి నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, మురుగు నీటి కాల్వల్లో వదులుతాం. ప్రజలు కూడా సహకరించి ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇళ్ల నివాసల మధ్యలో చెట్లు, గడ్డి పెరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రశ్న: మెరుగైన పారిశుద్ధ్యానికి ఇంకా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.

జవాబు: మురుగు నీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే భారీగా జరిమానా విధిస్తాం. స్వచ్ఛ మాసబ్ చెరువు పేరుతో ఇప్పటికే చెరువుల్లో చెత్తను తొలగించే పనులను ప్రారంభించాం. చెరువులో చెత్త, వ్యర్థాలను పారబోస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

విజేతలకు సన్మానం



ఇబ్రహీంపట్నం రూరల్: శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



యాచారం: గౌరిగే శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌ఐ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామానికి చెందిన కొడూరి శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడూరి వీరయ్య సాధారణ కుటుంబానికి చెందిన వారన్నారు. అతని కుమారుడు ఉద్యోగం సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, పాండు, సాయి, నర్సింహా, శంకర్, ఉమేశ్, శివ, శ్రీను, సాయి, తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికైన నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన గౌరిగే శ్రీకాంత్‌ను ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన గౌరిగే శ్రీకాంత్ కష్టపడి చదివి ఎస్‌ఐ ఉద్యోగం సాధించడం గ్రామానికి, తల్లిదండ్రులకు ఎంతో పేరు తెచ్చి పెట్టాడని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనువాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మొరుగు శివలీల, పీఏసీఎస్ డైరెక్టర్లు పాశ్చ, భాషా, స్వరూప పాల్గొన్నారు.

గృహలక్ష్మి నిరంతరం కొనసాగే ప్రక్రియ

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగే ప్రక్రియ అసత్య ప్రచారాలను నమ్మొద్దని, దరఖాస్తుదారులు ఆందోళన చెందోద్దని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు, కొన్ని మీడియా సాధనాలు పనిగట్టుకొని అసత్యప్రచారాలు చేస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఇండ్లులేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందించే పథకంపై గడువు ముగుస్తుందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. మొదటి దశలో 3 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ఇవి పూర్తికాగానే రెండో దశలో కూడ ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఉన్నారు.

నేటీ నుంచి 12వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం: గృహలక్ష్మి పథకం కింద సొంతింటి నిర్మాణానికి గురువారం నుంచి 12వ తేదీ వరకు ఆయా కార్యాలయాల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజలు మండల పరిషత్ కార్యాలయాల్లో(ఎంపీడీఓ), మున్సిపల్ పరిధిలోని వారు ఆయా మున్సిపాలిటీ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా గిరిజన దినోత్సవం

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్: గిరిజనులతో కలిసి కేక్ కట్ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ గిరిజనులతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గిరిజన తండాలకు అనేక సమస్యలు వేధిస్తున్నాయని, వాటి అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందన్నారు. ఇప్పటికైన గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి, గిరిజనాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్‌నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హీరాసింగ్, తులసీరాం, రామునాయక్, తదితరులు ఉన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



యాచారం: సభ్యత్వ నమోదు పత్రాలను అందజేస్తున్న గోవర్ధన్ యాదవ్

యాచారం: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ పేర్కొన్నారు. పీఆర్టీయూటీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని యాచారం, నల్లవెల్లి, చింతుల్ల, నందివనపర్తి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే 317 జీవో ద్వారా బదిలీ చేసిన ఉపాధ్యాయులను వెనక్కి తీసుకరావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల అధ్యక్షుడు మర్పల్లి మహేష్ యాదవ్, గౌరవాధ్యక్షుడు భోజయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర బాధ్యులు సురేష్, యాదయ్య, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి


గౌడ సంఘం అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్



కడ్తాల్: గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన గౌడ సంఘం నాయకులు

కడ్తాల్: హక్కుల సాధనకు గౌడ కులస్తులు కృషి చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ముద్వీన్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా కృష్ణయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనుగౌడ్, నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శులుగా నరేశ్‌గౌడ్, రాములుగౌడ్, జంగయ్యగౌడ్, కోశాధికారిగా శ్రీనుగౌడ్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్యగౌడ్, ఉప సర్పంచ్ వినోద్‌కుమార్‌గౌడ్, తాలుక గౌడ సంఘం ఉపాధ్యక్షులు రవిగౌడ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు సుమన్‌గౌడ్, యాదయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్లలో శ్రమదానం



ఆరుట్లలో పిచ్చిచెట్లను తొలగిస్తున్న భాస్కర్

మంచాల: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పడమటి చెరువు కట్టపై చెత్తాచెదారంతో దుర్వాసన వెదజల్లుతుందని తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకుడు కంబాల పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. చెత్తా చెదారాన్ని ఊడ్చి ఎత్తేశారు. రోడ్డు ప్రక్కనే గల పిచ్చి చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆనంగళ్ల అశోక్ పాల్గొన్నారు.

ముర్రుపాలలో పోషకాలు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళాదేవి



కడ్తాల్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కడ్తాల్: ముర్రుపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని, బిడ్డ పుట్టిన వెంటనే తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళాదేవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరళాదేవి, మహిళలకు, బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, ఉప సర్పంచ్ వినోద్‌కుమార్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్ సునీత, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తరుణ్‌చుగ్‌ను కలిసిన పోరెడ్డి అర్జున్‌రెడ్డి



తరుణ్‌చుగ్‌ను సన్మానిస్తున్న అర్జున్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్‌ను ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుక్కుగూడలోని పార్టీ కార్యక్రమానికి విచ్చేసిన తరుణ్‌చుగ్‌ను పోరెడ్డి అర్జున్‌రెడ్డి కలిసి శాలువ కప్పి సన్మానించారు.

వైన్స్‌ను మరోచోటుకు తరలించాలని వినతి



ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

యాచారం: లోయపల్లి రోడ్డులో ఇళ్ల మధ్యనే ఉన్న వైన్స్ దుకాణాన్ని మరో చోటుకు తరలించాలని ఆ గ్రామస్తులు బుధవారం సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైన్స్ దుకాణాన్ని ఇళ్ల మధ్యనే, పాఠశాల పక్కనే ఏర్పాటు చేయడంతో జనం ఇబ్బందుల పాలయ్యారు. ప్రస్తుతం కొత్త దుకాణాలకు టెండర్లు ప్రకటిస్తున్న దృష్ట్యా ప్రస్తుత దుకాణాన్ని మరో చోటుకు తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ లక్ష్మణ్, కన్నరెడ్డి, ఆంజనేయులు, కృష్ణమూర్తి, ప్రభాకార్, బాబుఖాన్ పాల్గొన్నారు.

తహసీల్దార్ బదిలీ

తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అయ్యప్ప నందిగామకు బదిలీ అయ్యారు. ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు డీటీ సంతోష్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కడ్తాల్: దస్లానాయక్‌కు చెక్కు అందిస్తున్న నాయకులు

కడ్తాల్: కడ్తాల్ మండలం మద్దెలకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న రామంజ, బుధవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, సర్పంచ్ భారతమ్మ, మాజీ సర్పంచ్‌లు విఠలయ్యగౌడ్, యాదయ్య పరామర్శించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5 వేలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, రమేశ్‌గౌడ్, వంశీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మైసిగండిలో..

మైసిగండి గ్రామంలో గుండె ఆపరేషన్ చేయించుకున్న దస్లా నాయక్‌కు, వైద్య ఖర్చుల నిమిత్తం ఐక్యత ఫౌండేషన్ నిర్వాహకులు, రూ.5 వేలు సాయం అందిజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌సింగ్, వినోద్‌నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన ఒర్సు రాములయ్య మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినర్సింహారెడ్డి, యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ బుధవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు రూ.5 వేలు, రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, వెంకటేశ్, యాదయ్య, సురేశ్, లక్ష్మన్, మహేశ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



కడ్తాల్: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లులో నిత్యావసర సరుకులు అందిస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు యువజన కార్యకర్తలు కృషి చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు హీరాసింగ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ఉద్యమించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఆమనగల్లులో జాతీయ రహదారిపై పట్టణ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కేకు కట్‌చేశారు. అనంతరం స్థానిక పట్టణంలోని చెంచు కాలనీలో చెంచు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, మాజి జెడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

ఇబ్రహీంపట్నం రూరల్: మిషన్ భగీరథ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ హరీశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బుగ్గరాములు, గిరిప్రసాద్, రమేష్, శేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.